Regd. No. H- 18.

ఏడి ప్రతి 30 పైసలు

శుక్రవారం 21-4-72

బదరీ, కాశ్మీరు, కాశి, ఢిల్లీ, ఆగ్రా, బొంబాయిలతో సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర 45 రోజులు (25-5-72 నుండి) రూ 575 లు. 2 పూటల భోజన, బస్సుదార్జీ పూళ్ళకోనిరుగు వసతులతో సహా.

అన్నపూర్ణా అండ్ జగద్గురు శంకర యాత్రాసంస్థ,

పద్మా కాఫీవర్క్సు,

టౌనుహాలు ఎదుట - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44　　సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి　　సంచిక 16

20-4-72 గురువారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

THE SICILIAN CLAN

దొంగల్లో గూఢచారి

మంచి సస్పెన్స్ చిత్రం.

(కలర్)

# త్వరలో ఇస్మాయిల్ కు స్వస్తి?

## ప్రదేశ్ కాంగ్రెస్ ను పునర్వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి పి. వి.

(మా హైదరాబాదు విలేఖరి)

"ముందుకు మూడడుగులు వెనకకు ఒక అడుగు" అనే కమ్యూనిస్టుల ఎత్తుగడను కాంగ్రెసువారు చక్కగా అభ్యసిస్తున్నారు. బొరవగా ముందుకు దొచ్చుకొనిపోయి, కాస్త వెనకకువచ్చి కాళ్ళు నిలదొక్కుకోవడం అనేది యుద్ధవ్యూహాలకు కొత్తదికాదు.

"ప్రగతి నిరోధకుల"పై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎమర్జెన్సీ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ సాగిస్తున్న యుద్ధంలోకూడా ఇదే వరవడి. అసెంబ్లీ ఎన్నికలముందు చక చకా 250 మందిపై క్రమశిక్షణ తీసుకున్నాడు. ఆరు సంవత్సరాల వరకు పార్టీనుండి తొలగించామన్నారు. ఆ దెబ్బతో కొందరు కాంగెసు కానివారిని కూడా బహిష్కరించారు. ఇంతకూ కొత్త కాంగ్రెసుకు ఇస్మాయిల్ సాహెబుకూడా కొత్తకాంగ్రెసు వాడేకదా!

ఏమయితేనేం- ఆ వేటలో పడినవారిలో దెబ్బతిని మాజీమంత్రి తిమ్మారెడ్డి ముఖ్యులు. ఆయనకూడా దెబ్బతిన్న పులిలాగానే అనారణ్యంలో గాండ్రుగాండ్రుమని అరుస్తూ దౌడువేస్తున్నాడు. ఇంతలోనే రాష్ట్ర నాయకత్వంలో భయమావేశించింది- పెద్ద తలకాయలనన్నిటినీ ఒక్కసారిత్రుంచి కాళిదేవిలాగ దండగ్రుచ్చి ఇస్మాయిల్ మెళ్ళో వేసుకొనేట్లు వున్నాడే అని.



వచ్చినపని అయిపోయింది- ఇక ఇంటికి?

దానితో శాంతిదండకం ప్రారంభం అయింది. కాని అంతవరకే "బలి" చేయాల్సిన వారి లిస్టు తయారుచేసి వుందాడు శ్రీ ఇస్మాయిల్. తెనాలి మీటింగులో మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డి అనుచర బృందంపై దాడిచేశాడు. కాసు వెంగళరెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలపై చర్య తప్పదన్నాడు. కాని హైదరాబాదు వచ్చేసరికి చల్లబడిపోయాడు. "ఐక్యతా" తీర్మానం ఆమోదించాడు. అది లేకపోతే వివిధజిల్లాల్లో ఎన్నెన్ని కాంగ్రెసు సీట్లు పోయేవో తెలీదు. ఏమయితేనేం 219 సీట్లు గెలుచుకోవడం పాతచరిత్ర.

కాని అప్పుడు తయారుచేసిన లిస్టు ఇంకా వుండనేవుందిగదా! రాజ్యసభ ఎన్నికల్లో ఒక అధికార కాంగ్రెసు అభ్యర్థి ఓటమితో మళ్ళీ ఇస్మాయిల్ కు మంచి ధాన్సు చిక్కింది. మళ్ళీ ఒక్కసారి వేట సాగించాడు. ఈ సారి 14 మంది పెద్ద,

—తరువాయి 12 వ పేజీలో

## ఎవరు విధేయులు? ఎవరు అవిధేయులు?

కాంగ్రెసపార్టీ వ్యతిరేక చర్యలు అంటే ఏమో తెలియక ఎందరో తికమక పడుతున్నారు.

ఇటీవల కాంగ్రెసునుండి ఎందుకు బహిష్కరించరాదో తెలుపవమని సంజాయిషీలు అడగబడి, పార్టీనుండిసస్పెండుకాబడిన 14 మంది చేసిన ప్రకటనలలో యీ తికమక కనపడుతుంది.

శ్రీ వెంకట్రామరెడ్డి అంటారు- మా నాయకుడు డాక్టరు చెన్నారెడ్డి చెప్పినట్లు నేను కాంగ్రెసుకే పనిచేసాను; "తమ గురువుగారైన బ్రహ్మానందరెడ్డిగారి అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు" స్వతంత్ర అభ్యర్థులని బలపరచి, రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థి ఓటమికి కారకులయారు; ఆయనేపార్టీ వ్యతిరేక చర్యలకు నేరస్థుడు అంటాడు.

నేను కళ్ల జబ్బుతో హాస్పిటల్ లో వున్నందుచేత నాకేమీ తెలీదు, అసెంబ్లీ ఎన్నికల్లో నేను పనిచేసి గెలిపించిన అభ్యర్థులు, నియోజకవర్గాలున్నాయి, కావలిస్తే రుజువు చేస్తాను, నేను కాంగ్రెసు విధేయుణ్ణే అంటారు శ్రీ కాసు వెంగళరెడ్డి.

మాజీమంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి ఈ చర్యలు "రాజకీయ కక్ష సాధించడానికే వుద్దేశింపబడ్డాయి"ని అన్నారు. స్థాపించిన కాంగ్రెసు రోజులనుండి తను కాంగ్రెసు శిక్షణకు కట్టుబడివున్నామన్నారు.

"ఏ ఒక్క శాసన సభ్యుడి నయినా కాంగ్రెసు అభ్యర్థికి ఓటు వేసువద్దని చెప్పినట్లు రుజావుచేస్తే నా జిల్లాపరిషత్తు అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తాను. లేకపోతే ఇస్మాయిల్ తన అధ్యక్ష పదవికి రాజీనామాచేయాలి" అనిన వాలుచే శాడు మెదక జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి.

రాజకీయ కుతంత్రాలద్వారా పార్టీ ప్రతిష్ఠను మంటకలిపారు శ్రీ ఇస్మాయిల్, ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు అని ఆరోపిస్తూ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి- కాంగ్రెసు అగ్రనాయకులు ఎవరు విధేయులు, ఎవరు విధేయులు అనేది న్యాయవిచారణ జరిపించాలని కోరారు. కర్నూలుజిల్లావరకు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలవల్ల తన స్నేహితులు ఇద్దరు ఓడిపోయారని; ఇందుకు కారకులయినవారు ఈ నాడు మంత్రిపదవులలో వున్నారని; తనకృషి ఫలితంగా నాలుగు స్థానాల్లో పోటీలేకుండా కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికయినారని ఆయన అన్నారు. శ్రీ విజయ

—తరువాయి 12 వ పేజీలో

## సంతకాల ఉద్యమం

ముఖ్యమంత్రి ఎన్నికకుముందు పి. వి. నరసింహారావు అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా ఒక సంతకాల ఉద్యమం ప్రారంభమైంది- ఢిల్లీవెళ్ళిన రాయలసీమ వర్గంలో కొందరి నాయకత్వాన, దానికి వ్యతిరేకంగా పి.వి. యే మా నాయకుడు అనే ఇంకొక మహజరు కూడా తయారయింది.

ఇకరాటంలో పడడానికి ఇష్టంలేని కాంగ్రెసు హైకమాండు నుండి ట్రంకు కాల్సు వచ్చాయి-ఆ కార్యక్రమం మానేయమని, అనవసరమని.

కాని ఇటీవల క్రమశిక్షణ చర్యలు కారణంగా "రాష్ట్రంలో ప్రారంభమయిన రాజకీయ సంక్షోభా"నికి ఇస్మాయిల్, నరసింహారావులే కారణమని, ప్రధాని ఇందిరాగాంధీ ప్రత్యేక విచారణ చేయించాలని మళ్ళీ సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభమయింది.

అప్పుడే దాదాపు వందమంది సంతకాలు చేశారట. అయితే యీ వుద్యమ ఫలితాలు ఆశాజనకంగా వుంటాయనడానికి వీలువుండదు. ఎందుకంటే నాయకుడి ఎన్నికవర్యవేక్షకుడుగావచ్చిన శ్రీ దీక్షిత్ ఇటువంటి "సంతకాల ఉద్యమాల"ను కాంగ్రెసు అధిష్టానవర్గం ప్రోత్సాహించదు అని స్పష్టంచేసారు.

అంటే-ఎప్పుడూ ఇదే నియమం అని కాదు, వాళ్ళకి నచ్చనిచోట్ల మాత్రమే ఇది వర్తిస్తుంది. అంటే యీనియమం అమలు వైకల్పికం అన్నమాట! —

అత్యంత ఆధునికమైన, ఆకర్షణీయమైన డిజైన్లలో

టెంకాయరూబియా చీరలు, ఫుల్ వాయిల్ చీరలు,

H. T. వాయిల్ చీరలు,

సాసా, స్కిన్సుఖ షిలక్సు, మెటాడర్ స్టైయిన్ లెస్, మొదలగు సూటింగులు, టెరికాట్ షర్టింగ్సు,

అనేక రకాల టర్కీ టవల్సు, ఫర్నిషింగ్సు

మరెన్నో రకాలు వచ్చియున్నవి

దయ చేయండి

డి. సి. యం. షో రూమ్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

Hurry Up

TO

BOMBAY DYEING SHOW ROOM

NELLORE.

20% STOCKS

COMING TO CLOSE.

